# RAF SECTOR

## NEWS CLIP

05/04/19

TO SERVE HUMANITY WITH SENSITIVE POLICING

**Andhra Jyoti (Kadapa,AP)**

# shanthipurvak vathavaran me chunav ki charcha..

## శాంతియుత వాతావరణంలో ఎన్నికలకు చర్యలు

ప్రొద్దుటూరు క్రైం, ఏప్రిల్ 4 : శాంతియుత వాతావరణంలో ప్రజలు తమ ఓటుహక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటున్నామని ప్రొద్దుటూరు డీఎస్పీ కొల్లి శ్రీనివాసరావు ప్రజలకు వివరించారు. ఇందుకు ప్రజల సహకారం తప్పనిసరిగా కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గురువారం మండల పరిధిలోని శంకరాపురం, రామాపురం గ్రామాల్లో డీఎస్పీ శ్రీనివాసరావు నేతృత్వంలో రూరల్ సీఐ భాస్కర్‌గౌడ్, ఎస్ఐ మంజునాధరెడ్డిలు పోలీసు, సీఆర్‌పీఎఫ్ సిబ్బందితో కలిసి కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో చాలా ఇళ్లను విస్తృతంగా తనిఖీ చేశారు. అదే విధంగా గడ్డివాములను తనిఖీ చేశారు. గ్రామ కూడలిలో ప్రజలను ఉద్దేశించి డీఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామకక్షలకు తావివ్వకూడదని, ప్రశాంత వాతావరణం ఉండేలా పోలీసులకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో పెద్దఎత్తున పోలీసు, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐలు రామలింగమయ్య, జయానాయక్



● **వన్‌టౌన్ పరిధిలో** : వన్‌టౌన్ పీఎస్ పరిధి పెన్నానగర్, ఈశ్వర్‌రెడ్డి నగర్‌లో గురువారం వన్‌టౌన్ సీఐ రామలింగమయ్య, త్రీటౌన్ సీఐ జయానాయక్, ఎస్ఐలు నారాయణయాదవ్, ఎంఏ ఖాన్‌లు పోలీసు, సీఆర్‌పీఎఫ్ సిబ్బందితో కలిసి నాకాబందీ నిర్వహించారు. పలు ఇళ్లను తనిఖీ చేశారు. ఆ ప్రాంతంలో వాహనాల రికార్డులను పరిశీలించారు. అనంతరం రామాలయం సమీపంలో ప్రజలతో పోలీసు అధికారులు సమావేశం అయ్యారు. స్వేచ్ఛగా ఓటు వేసుకుని శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని వారు ప్రజలను కోరారు.

**Andhra Jyoti (Nagari Chittor,AP)**

# స్వేచ్ఛగా ఓటు వినియోగించుకోవాలి

**ఓ.జి.కుప్పం(నగరి), న్యూస్‌టుడే:** ప్రతి ఓటరు స్వేచ్ఛగా ఓటు హక్కుని వినియోగించుకోవాలని పుత్తూరు డీఎస్పీ సౌమ్యలత కోరారు. నగరి గ్రామీణ మండలం ఓ.జీ. కుప్పంలో బుధవారం సాయంత్రం ఆమె ఆధ్వర్యంలో పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలందరూ ప్రశాంతంగా ఓటు వేసేందుకు అనుకూల వాతావరణం కల్పించినట్లు తెలిపారు. సమస్యాత్మక గ్రామాల్లో అదనపు పోలీసు బలగాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



డీఎస్పీ సౌమ్యలత ఆధ్వర్యంలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

*नगरी चित्तोर ¼आन्धा प्रदेश ) में लोकसभा चुनाव-2019 के दौरान तैनात आर.ए.एफ. एंव पुलिस पार्टी फलैग मार्च करते हुए।*

# Photos of Deployment/ Fam-Ex Of RAF










**सी0आर0पी0एफ0 सदा अजेय, भारत माता की जय।**